జాతీయస్థాయి కేట్ సెకండ్ లెవెల్ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జాతీయస్థాయిలో జరిగిన కేట్ సెకండ్ లెవెల్ పరీక్షల్లో పట్టణంలో కామాక్షి నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించారు ఈ పరీక్షల్లో 42మంది విద్యార్థులు విజయాలు సాధించారు వీరితోపాటు 36 మంది విద్యార్థులు మెడల్స్ తో పాటు మెరిట్ సర్టిఫికేట్ పొందినట్లు పాఠశాల ఏ జి ఎం సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ తో పాటు అన్ని పోటీ పరీక్షల్లో విజయాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో పాఠశాల తరఫున మరెన్నో ఉన్నత విజయాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్ శ్రీనివాసరావు, హెచ్ం జ్యోతి, డీన్ లు జామి చిన్న, త్రినాథ నాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరణాలు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: స్థానిక మోడల్ పాఠశాల వద్ద దివ్యాంగ బాలలకు ఎంపిపి అనూషరెడ్డి ఉచిత పరికరణాలు పంపిణీ చేశారు. దివ్యాంగులకు సమగ్ర శిక్ష విజయనగరం వారు అందజేసిన ఒక ట్రై సైకిల్, మూడు వీల్ చైర్లు, 2 సిపి కుర్చీలు, ఒక వినికిడి యంత్రము, 2 రిలేటర్లు దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వై సి పి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిడిఒ బంగారయ్య, ఎం.ఇ.ఒ రమణ మూర్తి,మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి,సహిత విద్య ఉపాధ్యాయులు డి.వి రమణ రాజు, దివ్యంగ బాలలు పాల్గొన్నారు.

చెరువుల అక్రమ తవ్వకాలు!

ప్రైవేట్ లేఔట్ కి మట్టి తరలింపు

విశాలాంధ్ర-పూసపాటి రేగ: డ్యూటీ కి వచ్చామా అందిన కాడికి సంపాదించుకుందామా వెళ్ళిపోయామా అన్నట్టుగా ఉంది మండల రెవెన్యూ అధికారులు పరిస్థితి. మండలంలోని ప్రభుత్వానికి సంబంధించిన అనేక భూములు బడాబాబులు ఆక్రమించుకొని తోటలు పెంచుకుంటున్న, రైతులకు ఉపయోగపడే చెరువుల్లో 20 నుంచి 30 అడుగుల లోతు గొయ్యిలు తవ్వి మట్టిని దోచుకుంటున్నారు. ఈ మట్టిని ప్రైవేట్ లేఔట్ల లో వాడుకుంటున్నా రెవెన్యూ అధికారులు చూసి ఉన్నట్టు పోతున్నారు. మట్టి సంగతి ఎలా ఉన్నా మంచినీటికి కోసం వచ్చిన పశువులు ఆ గోతులో పడి చనిపోతున్నాయి. ఈ విషయంపై రెవెన్యూ సిబ్బంది ప్రశ్నిస్తే చెరువులు మావి కాదని ఇరిగేషన్ డిపార్మెంట్ చూసుకోవాలని ఇరిగేషన్ డిపార్మెంట్ ని అడిగితే రెవెన్యూ సిబ్బంది సహకరించట్లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

భూ పంపిణీకి ప్రతిపాదనలు పంపాలి

లోకాయుక్త నివేదికలను సిద్ధం చేయండి

జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు

విశాలాంధ్ర-విజయనగరం: పేదలు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములకు సంబంధించి, పట్టాల పంపిణీ కి తాశీల్దార్లు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు కోరారు. భూ పంపిణీకి వచ్చిన ప్రతిపాదనలపై తన ఛాంబర్లో మండలాల వారీగా ఆయన శుక్రవారం సమీక్షించారు. ప్రతీ తాశీల్దార్ తమ మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు, వెంటనే ప్రతిపాదనలు సిద్ధంచేసి అందజేయాలని ఆదేశించారు. లోకాయుక్త కేసులకు సంబంధించి, వివిధ శాఖల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో, కేసుల గురించి వివరింగా చర్చించారు. లోకా యుక్త కేసులకు సంబంధించి, సమగ్ర వివరాలతో వారం రోజుల్లో నివేదికలను పంపించాలని ఆదేశించారు. ఇలాంటి విషయాల్లో జాప్యం చేస్తే, తరువాత ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర చికిత్సలకు రక్తం అవసరం : ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కొంతమంది రోగులకు రక్తం ఎంతో జిల్లా ఎస్పీ ఎం. దీపిక అన్నారు.పట్టణంలో వెంకట పద్మ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ దీపిక ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర వైద్య చికిత్సలకు రక్త నిధుల్లో ఏర్పడిన కొరతను భర్తీ చేసేందుకు రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్తం తయారుచేసేది కాదని దానం చేస్తేనే రక్తం నిలవలు ఉంటాయన్నారు. ఏడాదికి కనీసం నాలుగు సార్లు రక్తాన్ని దానం చేస్తే కొత్త రక్తం శరీరంలో చేరి నన్ను ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఈ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువకులను, విద్యార్థులను ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదే విధంగా రక్తదాన శిబిరం ను నిర్వహించిన డా.వేంకటేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. వేంకటేశ్వరరావు, డా. పద్మావతి, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, రోటరీ క్లబ్ సభ్యులు, సెంచూరియన్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోటాపోటీగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలోని తాటిపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ రావాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. విజేతలకు రావాడ నాయుడు బహుమతులను అందజేశారు. 40 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. తమ తల్లి స్వర్గీయ రావాడ మంగమ్మ జ్ఞాపకార్థం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

తహశీల్దార్ కార్యాలయంలో నిలిచిన ఆన్‌లైన్ సేవలు

ఆందోళనలో చేదోడు లబ్ధిదారులు

విశాలాంధ్ర-వంగర : మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. నెట్ పనిచేయకపోవటం తో చేదోడు పథకం లబ్ధిదారులకు నిరాశే ఎదురైనట్లు కనిపించింది. శుక్రవారంనాడు రోజంతయు పూర్తిగా నెట్ మొరాయించటంతో ముఖ్యంగా చేదోడు పథకం నకు దరఖాస్తు చేసుకోవటానికి ఈ దినం ఆఖరి రోజైనందున కుల,ఆదాయ ధ్రువపత్రాలు కోసం ఎదురు చూస్తున్నారు.ఈ పత్రాలు లేకపోతే ఆపథకం వర్తించదు.ఈ పథకం అప్లై చేసుకొనే వారు ఎప్పుడు ఆన్ లైన్ సేవలు మొదలౌతాయా నని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.ఈ పత్రాలులేకపోతే,ఈ పథకాలు వర్తించవన్న ఆందోళన మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో 19 గ్రామ సచివాలయాల పరిధిలో గల 29 గ్రామ పంచాయతీ లలో గల 38 గ్రామాలలో ఈ పథకానికి అర్హులైన చాలామంది సర్టిఫికేట్‌ల కోసం ఎదురుచూస్తున్నారు. సాయం కాలం 5 గంటల వరకూ పనిచేయకుండా ఉండటం తో అపథకం నకు ఈ దినం పత్రాలకోసం ఎదురుచూసిన వారికి ఈ పథకం వర్తించే అవకాశం లేకుండాపోయిందని పలువురు లబోదిబోమంటున్నారు. అంతేకాక ఇంకనూ ఆన్‌లైన్ సేవలు ద్వారా చేయవలసిన భూముల మ్యుటేషన్,ఇతర సర్టిఫికేట్‌లకై వచ్చిన పలువురు పనులు కావల్సిన వారు ఆందోళనతో వెనుదిరగటం కనిపించింది.

100మంది దివ్యాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-కొత్తవలస: రాష్ట్ర టిడిపి జాతీయ నాయకులు, మాజీమంత్రి, నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా కె. కోటపాడు రోడ్డులో గల చైతన్య బధిరుల, మానసిక వికలాంగుల పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు బి.సి. సెల్ అధినేత కోళ్ల వెంకట రమణ తెలిపారు. 400రోజులు పాటు కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు తలపెట్టిన, 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర నిరాటంకంగా సాగాలని కాంక్షిస్తూ దైవ సమానులైన దివ్యాంగులకు, మాజి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ ఆర్థిక సహాయంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. లోకేష్ యాత్ర దిగ్విజయంగా సాగాలని కోరుతూ, తమ పిల్లలకు అన్న దానం చేసిన దాతలు కోళ్ల లలిత కుమారి, రాం ప్రసాద్ లకు, పాఠశాల వ్యవస్థాపకులు బోజంకి సన్యాసి రావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశాఖ నియోజకవర్గ బి.సి. సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాష్టారు, కొరుపోలు అప్పారావు, లాలం అర్జున్‌రావు, గొంప ఉమేష్, మండల కార్యదర్శి కనకాల శివ, విరోతి శివాజీ, స్వామి, చిన్న, బంగారు రమేష్, అన్నం రెడ్డి రమణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11 జాతీయ లోక్ అదాలత్

సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపు

విశాలాంధ్ర-బొబ్బిలి : ఫిబ్రవరి 11న స్థానిక కోర్టు ప్రాంగణం లో జరుగు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు రాజీవ్ మార్గం ద్వారా కేసులను పరిష్కరించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ టి.వాసుదేవన్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ ఆధ్వర్యంలో సంబంధిత స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయ సిబ్బంది, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి స్థాయిలో గల పోలీస్ సిబ్బందితో ఫిబ్రవరి 11న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదానికి శుక్రవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ టి వాసుదేవన్ ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమీక్షలో జడ్జీలు ఎం.సరోజనమ్మ, సౌమ్య జోష్నాని, పట్టణ సిఐ నాగేశ్వరరావు, న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చోడిగంజి రామారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళకు రూ.5లక్షలు ఇవ్వాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో నిరుపేద లకు ఇచ్చే ఇళ్ళ రుణాన్ని రూ.1.80 లక్షల నుండి రూ.5 లక్షలవరకు పెంచాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల సందర్శనలో భాగంగా శుక్రవారం జామిమండలంలోని జామి, భీమసింగి, అలమండ తదితర పంచాయతీల పరిధిలోని జగనన్న కాలనీలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. కొండల్లో తుప్పల్లో ఇచ్చిన స్థలాల్లో కట్టేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వ ఇచ్చే రుణం ఏమాత్రం సరిపోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేసారు. బిల్లులు సకాలంలో ఇవ్వడంలేదని, దీంతో మరింత అప్పులపాలయ్యామన్నారు. నిర్మాణ సామాగ్రి ధరలు భారీగా పెరిగినందున ప్రభుత్వం స్పందించి ప్రతీ ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని లబ్ధిదారులు విన్నవించారు. త్వరలో కలెక్టర్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల డిమాండ్‌లపై సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని దేగల అప్పలరాజు తెలిపారు.

బొడ్డవర గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని బొడ్డవర సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన ఇక్రాప్ నమోదు గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు ఇద్దరు లబ్ధిదారులను పిలిపించి రికార్డుల్లో వారు నమోదు చేసుకున్న పంట వివరాలు అడిగారు. అనంతరం సచివాలయం పరిధిలో సఖి గ్రూపుల నిర్వహణ గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎస్.కోట తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఎం.రవీంద్ర తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఏపిడి ఎన్ఎంఎస్ యాప్ సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-మెంటాడ : మండలకేంద్రమైన మెంటాడ అనంతసాగరం చెరువు లో ఉపాధి పనులను ఏపిడి జనార్దన్ రావు శుక్రవారం పరిశీలించారు.పనులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మేట్ లతో మాట్లాడుతూ ఎన్ ఎం ఎస్ యాప్ లో సాంకేతిక సమస్యలున్నాయని వాటిని పరిష్కరించడానికి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతానని ఆయన పేర్కొన్నారు.సాంకేతిక సమస్యలవల్ల ఉపాధి వేతన దారులు మధ్యాహ్నం రెండు గంటలవరకు మండుటెండలో నిరీక్షణ. చేయాల్సి వుంటుందని ఆయన వద్ద వేతనదారులు ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా హాజరు వేయడంవల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వేతనదారులకు సక్రమంగా వేతనాలు అందుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వేతనదారులు మస్తర్లను పరిశీలించారు.కొలతల ప్రకారం పనులు చేసినట్లేయితే పూర్తిస్థాయి వేతనం అందుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం లక్ష్మీ నారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌరి నాయుడు,మేట్ లు, వేతనదారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సిల్వర్ పథకం కైవసం

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలకు చెందిన ద్వితీయ ఇంటర్ విద్యార్థి ఏం. ప్రకాష్ రాష్ట్రస్థాయి కబడీ పోటీలలో తన సత్తాచూపి వెండి (సిల్వర్) పథకం కైవసం చేసుకున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. ఈనెల 23 నుండి 25 వరకు నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో వెండి పథకం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ మేరకు కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఎంపికైన ప్రకాష్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

80 పశువులకు గర్భకోస చికిత్సలు



విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల షికారుగంజి గ్రామంలో శుక్రవారం పశు వైద్యాధికారి బి.అవినాష్ ఆధ్వర్యంలో 80 పశువులకు గర్భకోస చికిత్సలు నిర్వహించి నట్టల నివారణకు ఉచితంగా మందులు ఇచ్చామన్నారు కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి వెంకటరమణ, పశువైద్య సిబ్బంది నాగరాజు, చైతన్య, గోపాలమిత్ర లు, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

O.S 177/2022 మరియు I.A 368/2022

Between:-

అర్జి అప్పారావు మరియు ఏడుగురు ... పిటీషనర్లు/వాదులు

And:-

బురిడి నాగభూషణం & పగైరాలు ....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

దావా మరియు ఇంజంక్షన్ పిటీషన్ నోటీసులు

1. బురిడి నాగభూషణం S/O లేట్ సత్యం, 75 వయస్సు హిందూ, రిటైర్డ్ లెక్చరర్, R/O డోర్ నెం:- 304, తిలక్ షోరూమ్ రోడ్, 5వ వీధి, ద్వారకా నగర్, విశాఖపట్నం
2. బురిడి కుమారి W/o బురిడి నాగభూషణం, 65 వయస్సు, హిందూ, Rest-do-
3. బురిడి వాసు S/o నాగభూషణం, 45 వయస్సు, హిందూ, Rest-do-
4. బురిడి చంద్ర శేఖర్ S/o నాగభూషణం, 35 వయస్సు, హిందూ, Rest-do-
5. బురిడి చంద్రమౌళి S/o నాగభూషణం, 40 వయస్సు హిందూ, R/O ప్లాట్ No:- 62, నోబెల్ ప్యాలస్ అపార్ట్మెంట్స్, A జోన్ phase దగ్గర, సుజాత నగర్, పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పై దావాలో వాదులు అయిన 1) అర్జి అప్పారావు 2) శిరెడ్డి అప్పలనాయుడు, 3) తమటపు రామయ్యమ్మ 4) యాళ్ల వెంకట లక్ష్మి 5) మూకల రాము, 6) బురిడి వెంకటరావు 7) మాడెం సత్యవతి మరియు 8) దొడ్డి రాము వారికి శృంగవరపుకోట మండలం, వేములపల్లి గ్రామములో ఉన్న ఇండ్లు ఇండ్లు స్థలములో వారు అనుభవించుటలో మీరు అటంక పరచకుండా మీపై పెర్మనెంట్ ఇంజక్షన్ ఇప్పించమని O.S 177/2022 దావాను సదరు దావా పర్యవసానము తేలేవరకు తాత్కాలికంగా ఇంజక్షన్ ఇప్పించమని I. A 368/2022 మహారాజ శ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దాఖలు చేసియున్నందున అందుకు మీకు ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టులో స్వయముగా కానీ సరియైన జోగట్టా ఇవ్వబడిన న్యాయవాది ద్వారాగాని తేది. 1-2-2023 న ఉదయం 10.30 ని॥లకు తెలియ పరచుకొనవలెను లేని యెడల పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

మండా కామేశ్వరరావు

న్యాయవాది, శృంగవరపుకోట

పాలకొండ ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో భద్రతా వారోత్సవాలు



విశాలాంధ్ర-పాలకొండ: ఏపీఎస్ఆర్టీసీ డిపోలో 34వ భద్రతా వారోత్సవాలు పాలకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం డిపో ఆవరణంలో నిర్వహించారు. ఈ భద్రతా వారోత్సవాలకు పాలకొండ డివిజనల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు ముఖ్యఅధిగా పాల్గొని మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ భద్రతా అంశాలపై జాగ్రత్తలు పాటించాలని, పర్యాటకులకు వారి గమ్యస్థానాలకు సక్రమంగా తరలించాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ అంటేనే సురక్షితమైన ప్రయాణానికి ఎక్కువ ప్రాధాన్యాత ఉన్న సంస్థ అని కొనియాడారు. అలాగే కార్గొ సేవలను మరింత ఎక్కువగా విస్తృతపరచాలని సూచించారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు బీకె మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా వేణుగోపాల్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిష్టు లక్ష్మణరావు, ఎంకెఎం రాజు, బి. మధుబాబు, బి. రాంబాబు, టీవీ ఆచారి, స్థానిక డిపోలో ఉన్న అన్ని యూనియన్ నాయకులు, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, ఆర్టీసీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పాదయాత్ర జయప్రదం కావాలని భూదేవికి పూజలు

విశాలాంధ్ర-సీతంపేట: యువనేత టిడిపి జాతీయ కార్యదర్శి చేపడుతున్న యువగళం ను విజవంతం కావాలనని టిడిపి నాయకు రాలు పడాల భూదేవి ఆధ్వర్యంలో సీతంపేట టిడిపి నాయకులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు నాలుగు వేల కిలోమీటర్ల మేర చేపడుతున్న పాదయాత్ర జయప్రదంగా సాగాలని మహా శివుడికి పూజలు చేసి వేడుకున్నారు. వ్యతిరేక శక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అధికమించేలా చూడు స్వామి అని వేడుకున్నారు. తెలుగు వారంతా బ్రహ్మ రథం పడతారని ప్రజాగొంతై యువగళాన్ని నింగినేలకు వ్యాపించేలా నారా లోకేష్ పాదయాత్ర సాగుతోందని ఆకాంక్షించారు. అనంతరం జై లోకేష్ బాబు జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.సీతంపేట మండల ముగ్గురు మాజీ ఎంపీపి లు యస్ మాలయ్య, ఆరిక లచ్చుమయ్య,సవర కుంపి, మాజీ సర్పంచ్ లు కె విశ్వనాథం, సవర సూర్యారావు, సవర గంగయ్య, యూత్ లీడర్లు యస్ మోహన్ పాల్, ఊయక అప్పారావు, యన్.కూర్మారావు, మల్లేష్, సీనియర్ నాయకులు ఊయక రాము, సవర ఆనందరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగాల సమ్మెకు సిటూ మద్దతు

విశాలాంధ్ర-బెలగాం : ఈ నెల 30, 31 తేదీల్లో జరుగు బ్యాంకు ఉద్యోగాల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ శుక్రవారం పార్వతీ పురం బ్యాంకుల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మథ రావు మాట్లాడుతూ 2022 నవంబరు నెల నుండి రావలసిన వేతన సవరణ, ఐదు రోజుల బ్యాంకింగ్, ఖాళీల భర్తీ, పెన్షన్ అప్డేషన్, సిపిఎస్ రద్దు మిగిలిన సమస్యల పరిష్కారం కోసం రెండురోజులపాటు బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగుల జీవనం తీవ్ర సంక్షోభం లోకి నెట్టబడుతుందని ఇంధనం, నిత్యవసర వస్తుధరలు కేంద్ర ప్రభుత్వంతో పోటీపడి వైసీపీ ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లోనే విద్యుత్తు, ఆర్టీసీ చార్జీలు, ఇతర ధరలు పెంచి కార్మికుల నిజవేతనాలు కోతకు గురవుతున్నాయని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఖాళీలను భర్తీచేయక ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఫిక్స్ డ్, టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికులకు భద్రత లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణకు ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వంరంగం సిద్ధం చేసిందన్నారు. సెంట్రల్ లేబర్ కమిషన్ వద్ద సమావేశాలలో ప్రభుత్వం సభ్యులను పదేపదే వాయిదావేస్తూ తాత్సారవైఖరి ప్రదర్శిస్తుందని, కాబట్టి బ్యాంకు ఉద్యోగస్తుల కోర్కెలు పరిష్కారం కావాలంటే పోరాటమే తప్ప మరొకటి కాదన్నారు. కార్యక్రమంలో సిటూ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. డికె పట్నం గ్రామ సచివాలయం, అంగన్వాడీ సెంటర్ లను శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సిబ్బంది సమయపాలనను పాటించాలని సూచించారు. గ్రామ సచివాలయ పరిధిలోని పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను అడిగితెలుసుకున్నారు. సచివాలయం గోడపై జగనన్న తోడు, అమ్మ ఒడి, జగనన్న కానుక తదితర పథకాల లబ్ధిదారుల వివరాలు సచివాలయంలో ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఇ క్రాప్ నమోదు, తదితర అంశాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గ్రామాల్లోని పౌష్టికాహార లోపం, బరువు తక్కువ ఉన్న చిన్నారుల వివరాలను తెలుసుకుని, అటువంటి వారి వివరాలు అంగన్వాడితో పాటు, సచివాలయంలో కూడా జాబితాను పొందుపరచాలని అన్నారు. రక్త హీనత గల గర్భిణీ స్త్రీ లకు పౌష్టికాహారం, మందులు అందించాలని తెలిపారు. రక్తహీనతపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరికి పారిదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అఖిబ్ జావేద్, ఐస్ డే ఎస్ పి ఓ జి సుగుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న కాట్రగడ కార్యదర్శి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలోని భామిని మండలం కాట్రగడ పంచాయతీ కార్యదర్శి కలిశెట్టి సంతోషకుమార్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ కార్యదర్శి అవార్డును జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆనంద్, అదనపుఎస్పీ దిలీప్ కిరణ్ ల చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు . ఆయన సేవలను గుర్తించి 2021లో కూడా సీతమ్మపేట ఐటీడీఏ పీఓనుండి కూడా అవార్డు అందుకున్నారు. అప్పట్లోఎమ్మెల్యే కళావతి కూడా ఆయన సేవలను కొనియాడారు. ఉన్నత విద్యను అభ్యసించిన సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శిగా అందజేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. ఆయనకు ఉత్తమ కార్యదర్శి అవార్డు రావడం పట్ల కాట్రగడ పంచాయతీ సిబ్బందితో పాటు మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

సీతారాం పాత్రోకి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-పాలకొండ: ప్రాంతానికి చెందిన గర్భాం సీతారాం పాత్రో(జికె పాత్రో) ఉత్తమ సేవాపురస్కారం అవార్డు విజయనగరం కలెక్టర్ సూర్యకుమారి చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈయన విజయనగరం జిల్లా బొబ్బిలి సబ్‌జైల్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని చేస్తుండడం పట్ల ఉత్తమ అధికారిగా 74వ గణ తంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రధానం చేయడం పట్ల పాలకొండ ప్రాంతానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారిలో 13వ వార్డు ఏకగ్రీవ మున్సిపల్ కౌన్సిలర్ బాసూరు కాంతారావు, పూర్వపు కౌన్సిల్ బాసూరు సరస్వతమ్మ, ఉపాధ్యాయులు సాహిణి శ్రీనివాసరావు, పి. రమేష్‌కుమార్, తుంబలి వాసుదేవరావు, ఏ పిక్కి శివప్రసాదరావు, కొట్టిశ రాజేశ్వరరావు పట్నాయక్, ఎల్. మురళీ కృష్ణ, బాసూరు శివబాల, కొండదాడి సీతారాం పాత్రో, పట్టణ శిష్టకరణ సంక్షేమ సంఘం తదితరులు అభినందనలు తెలిపారు.

అవ్వా తాత లకు నేత్ర శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర-కురుపాం : వైయస్ఆర్ అవ్వ తాత కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో గల సచివాలయాల పరిధిలో గతంలో నిర్వహించిన డా. వై.ఎస్.ఆర్ అవ్వతాత కంటి వెలుగు వైద్య శిభిరంలలో ఇప్పటివరకు నిర్వహించిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్, టెరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం కి 35 మందిని శుక్రవారం శస్త్ర చికిత్సలు నిమిత్తం తరలించారు.మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొళ్ళు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు రోజా, మల్లిక,ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ జగన్మోహన్ రావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అనారోగ్య సమస్యల నివారణలో పరిసరాల పరిశుభ్రత కీలక పాత్ర వహిస్తుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. మండలంలో ఎమ్ ఆర్ నగరంలో పరిసరాల పరిశుభ్రతపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మోహన్ వు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేనిచో అవి దోమల కు ఆవాసాలుగా మారి వివిధ రకాల రోగాలకు కారణమవుతాయని ముఖ్యంగా ఉపయోగంలో లేని రుబ్బురోల్లు , కొబ్బరిటెంకలు, పాడైన ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు, టైర్లు మొదలగు వాటిలో నిల్వ నీటిని లేకుండా జాగ్రత్త పడాలని అదేవిధంగా చెత్త ను ఇంటి ఆవాసాల్లో పారవేయకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం హెల్త్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని,సంబంధిత శాఖల తో సమన్వయం చేసుకోవాలని డి ఐ ఒ. జగన్మోహన్ వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైసర్ జయ గౌడ్ , ఎ ఎన్ ఎమ్ జె.పొలమ్మ ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో సంస్థ గృహ నమూన సకటానికి ప్రథమ బహుమతి

టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ కు అభినందనలు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: ఆంధ్ర ప్రదేశ్ గణతంత్ర దినోత్సవం ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం లో జరిగిన వేడుకలలో లిటిడ్కో సంస్థ గృహ నమూనా సఖటం నకు ప్రథమ బహుమతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ ఎస్ జగన్మోహన్ రెడ్డి అందజేశారని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగ్గా చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు - వై.యెస్.ఆర్. జగనన్న నగర్ జిం3 ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రములో నేటివరకు రాష్ట్రములో జరిగినటువంటి గృహప్రవేశాలలో ఉద్యోగుల సమిష్ఠ కృషిని కొనియాడుతూ ఈ 2023 సంవత్సరం చివరినాటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ నిర్మాణాలను పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.యెస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా టిడ్కో గృహాలను లబ్దిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి పూర్తి స్థాయిలో లబ్దిదారులకు అందజేసేవిధముగా కృషి చేయాలని అధికారులను కొరడమైనది అని తెలిపారు. అనంతరం చైర్మన్ ప్రసన్న కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ .సి. హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) వారిని తదుపరి చీఫ్ ఇంజనీర్ గోపాల కృష్ణ రెడ్డి ని జనరల్ మేనేజర్ గీతా ని, నవరత్నాలు స్టేట్ కో ఆర్డినేటర్ - ఏ.పి.టిడ్కో.విజయ్ కుమార్ ని, సూపరెంటెండింగ్ ఇంజనీర్లను, ఉత్తమ ప్రతిభకనబర్చిన 57 మంది ఇతర సాంకేతిక నిపుణులు ను ఎన్నడూలేని విధంగా ప్రశంసాపత్రములను జ్ఞాపికలను బహూకరిస్తూ సత్కరించడం జరిగింది, అదేవిధంగా ఇదే నూతన ఉత్సాహముతో రాబోయే రోజులలో మరింత కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కొరడమైనది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు. పి.రాఘవరావు,. కె.నాగేశ్వరమ్మ చీఫ్ ఇంజనీర్లు, సూపరెం టెండింగ్ ఇంజినీర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడం జరిగింది..

31న మినీ జాబ్ మేళా



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 31వ తేదీన స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి.సాయికుమార్ తెలిపారు.ఈ జాబు మేళా కు సంబంధించి జయభేరి ఆటోమొబైల్స్ అపోలో ఫార్మసీ కి సంబంధించిన ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పదవ తరగతి ఇంటర్ ఐటిఐ మెకానిక్ డిగ్రీ అర్హత గల 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసుగల వారు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9494777553, 6303493720 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

శ్రీరాములుకు కళాబందు బిరుదు

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: నర్సిపురం గ్రామానికి చెందిన పౌరాణిక కళాకారుడు ఉత్తరాంధ్ర కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు బడే.శ్రీరాములుకు నవరత్న ఖచిత కిరీటం,రంగస్థల కళా బందు బిరుదు ప్రదానం చేశారు. విశాఖ ప్రజా గ్రంథాలయంలో పద్మశ్రీ ఎడ్ల.గోపాలరావు,శ్రీ మాత కళాక్షేత్రం అధ్యక్షుడు రమణమూర్తి, విమలా ప్రసాద్, సంఘ ప్రతినిధులు శ్రీరాములు ను సత్కరించారు. పట్టణ కళాకారులు ఆనందం వ్యక్తం చేశారు.

ఏడాదిన్నర నుండి నిరవధికంగా కొనసాగుతున్న అమ్మా భోజనం

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి అవరణలో గత ఏడాదిన్నర కాలంగా అమ్మా సేవాసమితి అధ్వర్యంలో అమ్మాభోజన కార్యక్రమం నిరవధికంగా కొనసాగుతున్నది. వీరు చేస్తున్న వితరణను పలువురు అభినందించారు. కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభించడం ఎంతో సంతృప్తి నిస్తుందని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి పార్వతీపురం వ్యవస్థాపకులు గంటేడ.చిన్నం నాయుడు,అధ్యక్షులు గంటేడ సోమేశ్వర రావులు చెప్పారు. అమ్మకుటుంబం శాశ్వత సభ్యులుగాఉండే 80మంది కలసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది విశ్వజననని జిల్లెళ్ళమూడి ప్రసాదించినఅనుగ్రహమని దీన్ని నిరంతరం ఎన్ని అడ్డంకులు ఎదురైనా కొనసాగిస్తామని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి సభ్యులు బడే.శ్రీరాములు, భవిరిపూడి శ్రీరామ మూర్తి నాయుడు, శీలంకి త్రినాథరావు,అడివి నాయుడు, గొర్జి దాలినాయుడు బి.తిరుపతిరావు,తిరుపతి రావు, సిరికి త్రినాథరావు, గంగు నాయుడు, బి గౌరునా యుడు, శేషగిరిరావు, తదితరులు విశాలాంధ్రకు తెలియజేశారు

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

రోడ్డు భద్రతా వారోత్సవాల సభలో ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని డ్రైవర్లకు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎస్.కోట డిపోలో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రమాద నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. రహదారి భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని రాబోయే ఏడు రోజులు రకరకాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె.రమేష్ తెలియజేసారు. కార్యక్రమంలో డ్రైవర్లు, కాండక్టర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

'పరీక్ష పే చర్చ' లో ధర్మవరం హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థు లు వీక్షించారు. ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి నిర్వహిస్తున్న "పరీక్ష పే చర్చ" కార్యక్రమం వీక్షించడం ద్వారా విద్యార్థులు పరీక్షలు పట్ల భయాన్ని పోగొట్టి, నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం బి.లక్ష్మి తెలియజేశారు. పరీక్షలు పట్ల భయం తొలగి ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతతో విజయం సాధించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షించారు. అలాగే వివిధ రాష్ట్రాల నుండి హాజరైన విద్యార్థులు వారి సందేహాలకు, ప్రశ్నలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం ఇవ్వడం ద్వారా విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల వానపల్లి రమేష్, రహీమ్ షేక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గోకాడ అచ్చంనాయుడు(మద్దాలు) గ్రామానికి చెందిన స్వచ్ఛభారత్ కార్మికులకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అచ్చం నాయుడు మాట్లాడుతూ గ్రామంలో అహర్నిశలు స్వచ్ఛభారత్ కార్మికులు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని తమ వంతు సాయంగా వారికి ఉప సర్పంచ్ సొంత నిధులతో దుస్తులను కొని అందజేశారు. ఈ మేరకు స్వచ్ఛభారత్ కార్మికులు తాతబాబు జోగులు దేముడు ముసలయ్యలు ఉప సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగాలి

టిడిపి మండల అధ్యక్షులు చెలుమూరి వెంకట్రావు

విశాలాంధ్ర-మెంటాడ: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్ర లో యువగళం పేరుతో యువత సమస్యల మీద పాదయాత్ర చేస్తున్న సందర్భంగా పాదయాత్ర విజయవంతం కావాలని మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి మరియు దుర్గమ్మ గుడి వద్ద మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు గారు ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు 30 పంచాయితీల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పూజలు నిర్వహించారు. యువగలం పాదయాత్ర రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగి వచ్చే ఎన్నికలలో టిడిపి విజయవంతం సాధించి రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ఈ పాదయాత్ర ఉపయోగపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్ మండల ప్రధాన కార్యదర్శి సిరిపొరపు గురునాయుడు, కోరుపల్లి చిన్నమనాయుడు, లోకేష్ యువసేన అధ్యక్షుడు గెద్ద కాశి , సాలూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు మరియు పెదమేడ పల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, తాడ్డి తిరుపతి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండ్రంకి సత్యన్నారాయణ, చొక్కాకు సన్యాసి నాయుడువివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు .

లోకేష్ యువగళంతో చరిత్ర సృష్టిస్తారు : కర్రోతు

విశాలాంధ్ర భోగాపురం : యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాద యాత్రకు సంఘీభావం గా రాష్ట్ర టి డి పి కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, టి డి పి మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలో ని పోలిపల్లి గ్రామం నుండి బంగార్రాజుపేట, వాయ కోండ్రాజుపేట మీదుగా భీమిలి మండలం దాకమర్రి గ్రామం వరకు వేలాది మంది వెంటరాగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాదయాత్ర చేపట్టారు. దాకమర్రి గ్రామం నీలమ్మ సత్రము వద్ద ఉన్న హజరత్ తాజుద్దీన్ బాబా 162వ జన్మదిన వేడుకలులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ఎన్ని అడ్డంకులు సృష్టించినా అవన్నీ అధికమించి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టిస్తారని, తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారన్నారు. కార్యక్రమంలో టి.డి.పి నాయకులు సువ్వాడ రవిశేఖర్, పల్లె భాస్కరరావు,పాణి రాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి టీడీపీ పూజలు

జామి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు 400 రోజుల పాదయాత్ర విజయవంతం కావాలని కోరు తూ శుక్రవారం మండలంలోని భీమసింగి లోని శ్రీదుర్గాదేవి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలను కొట్టారు. టీడీపీ మండల రెండు కమిటీల అధ్యక్షులు పోలిపర్తి స్వామినాయుడు, లగుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శులు దనియాల పైడిరాజు, వర్రిరమణలతోపాటు పార్లమెంటరీ పార్టీ నేతలు కొత్తలి సూర్యారావు, మహిళా నేతలు మాకిరెడ్డి శ్రీలక్ష్మి, ఇప్పాక వెంకట త్రివేణి, సీనియర్ నేతలు బండారు పెదబాబు, రెడ్డి పైడిబాబు, ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, రాయవరపు శ్రీను,సబ్బవరపు సత్యనారాయణ, జనార్ధన, డి.నరసింహనాయుడు, అచ్చిరాజు,జాగరపు శ్రీను,గనివాడ ఎర్నా యుడు, లోకవరపు అప్పారావు, తెలుగు యువత నేతలు రాయవరపు శంకర రావు, బండారు జగన్నాథం, దెక్కా శ్రీను, గొర్లె శ్రీను పాల్గొని పూజలు చేసారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం పార్వతీపురం మన్యం జిల్లా టిడిపి నాయకుల సంఘీభావం

పార్వతిపురం రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం నుండి చేపట్టిన యువగళం పాద యాత్రకు కుప్పం లో పార్వతీపురం మన్యం జిల్లా టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి పోలీస్ బ్యూరో సభ్యురాలు అరకు పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు అధ్యక్షులు గుమ్మడి సంధ్యారాణి మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాజీ ఎమ్మెల్యే బంజిదేవ్ కురుపాం టిడిపి ఇన్చార్జ్ జగదీశ్వరి అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గౌట్టాపు వెంకట్ నాయుడు పట్టణ మండల అధ్యక్షులు జి రవికుమార్ డి మోహన్‌రావు కే తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ప్రతినిధి గర్భాపు ఉదయ భాను, కౌన్సిలర్ బడ్నే గౌర్నాయుడు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్ భాస్కరరావు అరక్కు పార్లమెంటరీ తెలుగు యువత ప్రతినిధి ఉపాధ్యక్షులు కే ప్రదీప్ జె రవిశంకర్ =తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంధ్యారాణి, జగదీష్ ,చిరంజీవులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక అత్యధిక మెజార్టీతో గెలిచి మరల ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని ఆకాంక్షించారు.

రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి ర్యాలీ

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, పార్వతీపురం మన్యం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాయగడ రోడ్డు శివారులో ఉన్న మార్కెట్ యార్డు నుండి పాత బస్టాండు, పద్మశ్రీ థియేటర్, మెయిన్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా బెలగాం శివారు వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేస్తూ తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తానని, రైతు పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకొస్తానని, రైతులపై వేసిన కేసులు ఎత్తి వేస్తానని, ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలకు పరిహారం ఇస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమాన్ని విరమింప చేయు సందర్భంలో ఇచ్చిన హామీల అమలుకు, కాలయాపనను నిరసిస్తూ, మరో ఉద్యమానికి తెర లేపుతూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ రైతు కూలీ సంఘాలు, నాయకులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, ఈవి నాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, కరణం రవీంద్ర, రైతు కూలీ సంఘం (ఆ.ప్ర) జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనునాయుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నరసింగరావు, పోల రమణి, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంగం, వివిధ సంఘాల నాయకులు గేదెల సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, వెలమల సత్యనారాయణ, ద్వారపూడి అప్పల నాయుడు, మర్రి సీతారాందొర, రెడ్డి సూర్యనారాయణ బెజ్జిపరపు వెంకటరమణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, కొల్లి సాంబమూర్తి, గంగునాయుడులు మద్దతు ఇచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటి దృష్టి ఎంతో అవసరం

సిఐ టీవీ తిరుపతిరావు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి దృష్టి ఎంతో అవసరమని విజయనగరం రూరల్ సీఐ టీవీ తిరుపతిరావు అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలో ఆటోలు నడుపుతున్న డ్రైవర్లకు శుక్రవారం పుష్పగిరి కంటి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నియంత్రణలో డ్రైవర్లకు దృష్టి లోపం లేకుండా ఉండడం చాలా అవసరమన్నారు. చాలామంది డ్రైవర్లు తమ కండ్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా, ప్రాథమిక స్థాయిలో వైద్యం పొంది, దృష్టి లోపాలను సరి చేసుకోని కారణంగా శాశ్వతంగా దృష్టి కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా రూరల్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో సిబ్బంది వివిధ గ్రామాల్లో నివసిస్తూ, ఆటోలనునడపడమే వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్న వారిని గుర్తించి, పుష్పగిరి కంటి వైద్యుల సహకారంతో వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకొని, కండ్లకు పరీక్షలు చేసుకొని, వైద్యులు సూచనలు, సలహాలు, చికిత్సతో దృష్టి లోపాలు లేకుండా చూసు కోవాలని సిఐ టివి తిరుపతిరావు కోరారు.వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన పుష్పగిరి కంటి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రూరల్ ఎస్ఐ గణేష్, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు డా. రాజేశ్వరరావు, సురేష్, ఇతర పోలీసు అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

హెల్మెట్‌ల వినియోగంపై పోలీసుల అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-జామి: మోటార్ సైకిల్స్‌పై వెళ్ళే వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను వినియోగించాలని ఎఎస్ఐ రాజాన నరసింగరావు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పాతభీమసింగినుంచి కొత్త భీమసింగి వరకు పదుల సంఖ్యలో వాహనాలతో హెల్మెట్‌లపై అవగాహనా ర్యాలీని జామి పోలీసులు నిర్వహించారు. ఈసందర్భంగా హెల్మెట్ వినియోగం వలనే కలిగే లాభాలను వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ వినియోగించక పోవడం వలనే అధికంగా ప్రాణాలు విడుస్తున్నారన్నారు. వాహనదారులు నిర్లక్ష్యం వీడి హెల్మెట్‌ను తప్పనసరిగా వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌సి శానాపతి ఈశ్వరరావు, పిసిలు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొందాలి : ఆశయ అధ్యక్షులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలం పెదనడిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులో పుస్తక పఠనం కోసం అవగాహన సదస్సు చేయడం జరిగింది. ఆశయ సేవా సంస్థ, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో మొబైల్ బైక్ లైబ్రరీ పర్యటన ద్వారా విద్యార్థులకు పుస్తక పఠనం పెంపొందించడం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మొబైల్ లైబ్రరీ ఇంతవరకు 83 గ్రామాల్లో పర్యటించారు.మొబైల్ లైబ్రరీ ద్వారా 10900 మంది విద్యార్థులు ఉపయోగించుకున్నారు అని అలాగే ఇప్పటి వరకు 1420 కిలోమీటర్ల ప్రయాణం చేయడం. జరిగిందన్నారు. ఆశయ సంస్థ వ్యవస్థాపకుడు రెడ్డి రమణ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. దానికి తోడు 'యువ తరాన్ని చదువు వైపుకు ఆకర్షించే 'ఉద్దేశంతో, చిన్న తనం నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఉద్దేశ్యంతో అలాగే ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు స్థాపించి, గ్రంథాలయాలుగా తయారు చేయాలని లక్ష్యంతో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు. పంపిణీ చేయడం జరుగుతుందిని అందరికీ పుస్తకాలు అందుబాటులో ఉంచలని సంకల్పంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు మొబైల్ లైబ్రరీ పుస్తక పఠనం పై ఉద్యమం రూపంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో షేక్ రహీనా బేగం ఉపాధ్యాయులు, ఉపాధ్యా యురాలు, ఆశయ సభ్యులు నాయుడు, దుర్గా విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ద్రోహులు ధర్మాన, బొత్స : జనసైనికులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ పై జనసేన నాయకులు ఆదాడ మోహనరావు విరుచుకు పడ్డారు. గణతంత్ర దినోత్సవం నాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రం విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని,దానికి కొందరు అప్పటి నాయకులు కొందరు రాష్ట్రానికి ద్రోహం చేశారని అన్న మాటలకు, హుటాహుటిన బొత్స సత్యనారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను చేశారు.. ఈ వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఉదయం ఆదాడ మోహనరావు పత్రికా సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర ను అభివృద్ధి కోసం కాకుండా మీ స్వాలాభాల కొసం,మీ రాజకీయ ఎదుగుదల కోసం,ఆస్తులను పెంచుకొని,దాచుకోవడం కోసం మీరు పాటు పడ్డారే తప్పా... ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మీరేమి చేయలేదని,కనీసం ఒక్క పరిశ్రమ గానీ, యువతకు,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యారని, ఉత్తరాంధ్ర ద్రోహులు మంత్రులు ధర్మాన ప్రసాద్,బొత్స సత్యనారాయణ పై విరుచుకుపడ్డారు. కనీసం రాజ్యాంగంపై అవగాహన లేని,రాజకీయ సన్నాసులు మీరేనని ఏద్దేవా చేశారు.గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్న నాయకుడు బొత్స సత్యనారాయణ, నీతికి, నిజాయితీ మారుపేరైన పవన్ కళ్యాణ్ ను అనే అర్హత మీకు లేదని,మీ తాటాకు చప్పుళ్లకు జనసేన బెదిరేది లేదని, ఇకపైన అవాక్కులు చవాకులు వాగితే జనసేన చూస్తూ ఊరుకోదని.. హెచ్చరించారు. సమావేశంలో జనసేన నాయకులు రేగిడి లక్ష్మణరావు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

పట్టణ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలని కాలువల నిర్మాణాలకు మోక్షం కలిగించాలని జనసేన పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ ను కోరారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జె. రామప్పలనాయుడును కలిసిన ఆ పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, సిరిపరపు గౌరీ శంకర్ తదితరులు మున్సిపాలిటీలోని సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు కాలువలు, శిధిలమైన రోడ్లు, డంపింగ్ యార్డ్, తాగునీరు తదితర సమస్యలపై చర్చించారు.

బస్సు ఢీకొని యాచకుడు మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆర్టీసీ బస్సు ఢీకొని ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద వృద్ధ యాచకుడు అప్పారావు శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈయన గతంలో వృత్తి రీత్యా విశాఖ జిల్లా చిలకలగెడ్డ గ్రామంలో ఇటిక బట్టీలో కుమ్మరి పని, తర్వాత ఎస్.కోట అప్పన్న హెూటల్లో సప్లయర్ గా చేసేవాడని, తదనంతరం యాచకుడిగా ఉంటున్నాడని పలువురు తెలియజేసారు. ఎస్.ఐ తారకేశ్వరరావు , స్థానికుల వివరాలివి. ఎస్.కోట ఆర్టీసీ డిపోకి చెందిన బస్సు అల్లూరి సీతా రామరాజు జిల్లా కించుమండ గ్రామం నుండి ఎస్.కోట మీదుగా విశాఖపట్నం వెళ్తోంది. ఎస్.కోట దేవి జంక్షన్ కి ఆర్టీసీబస్సు వచ్చేసరికి యాచకుడు రోడ్డు దాటే క్రమంలో ముందు భాగం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బస్సు సిబ్బంది హుటాహుటిన ఎస్.కోటలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా యాచకుడు మృతిచెందాడు. ఈయన గత 10 సంవత్స రాలకు పైగానే ఎస్.కోటలో ఆలయాలు, ప్రధాన రహదారి వెంబడి యాచిస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో వృద్ధ యాచకుడు మృతి చెందినట్టు తెలిసిన వెంటనే డిపో మేనేజర్ కె.రమేష్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి ప్రమాద విషయమై ఆరా తీశారు. ఇదిలావుండగా ప్రమాదంలో మృతి చెందిన యాచకుడు మద్యం సేవించి ఉన్నట్లు వైద్యులు వెల్లడించినట్టు డిపో మేనేజర్ స్పష్టం చేసారు. ఎస్.ఐ జె.తారకేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపులోకి... సెల్‌ఫోను చోరీ నిందితుడు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: కత్తితో బెదిరించి సెల్‌ఫోన్ లాక్కెళ్ళిన నిందితుడిని అదుపు లోకి తీసుకున్నట్లు ఒకటవ పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకట్రావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం సిఐ వెల్లడించారు.విజయనగరం పట్టణం బాలాజీ జంక్షన్ వద్ద ఈనెల 21న రాత్రి 1.30 గంటల సమయంలో కొత్తపేటకు చెందిన రెడ్డి సన్యాసిరావును ముగ్గురు నిందితులు కత్తులతో బెదిరించి, అతని వద్ద నుండి సెల్ ఫోను లాక్కెళ్ళినట్లుగా 1వ పట్టణ పోలీసు స్టేషనులో బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడును అదుపులోకి తీసుకున్నారు. విజయనగరం మంగలవీధికి చెందిన షేక్ హుస్సేన్గా పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరు జువినల్స్ స్కూటీ పై ఈనెల 27న స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అక్కడ వాహన తనిఖీలు చేస్తున్న 1వ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, విచారణ చెయ్య గా, నిదితులు ఈ నెల 21న పాల్పడిన నేరాన్ని అంగీకరించారు. నిందితుడు వద్ద నుండి ఒక సెల్ ఫోను, రెండు కత్తులు, దొంగతనానికి ఉపయోగించడం ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సిఐ వెంకటరావు తెలిపారు. కేసును దర్యాప్తు చేయడంలో సహకరించిన ఎస్ఐ వి.అశోక్ కుమార్, ఎం.అచ్చిరాజు, కానిస్టేబుళ్లు టి.శ్రీనివాసరావు, పి.శ్రీని వాసరావులను సిఐ అభినందించారు.

ఎమ్మెల్యే ఆరోగ్యంపై సీఎం ఆరా..

విశాలాంధ్ర-పాలకొండ: స్థానిక ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురికావడంతో విషయం తెలుసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శరవాణీ ద్వారా ఎమ్మెల్యే తో మాట్లాడారు. అక్కా నీకు ఉన్నానంటూ ధైర్యం చెప్పి, కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని శరవాణీలో సూచించారు.

ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

- ధర్మవరం సభలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాలనలో ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదని, అర్హులందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా అందజేస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి మహిళలు, స్థానిక నాయకులు మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. ధర్మవరం జెడ్పీ హైస్కూల్ నుండి కేశవస్వామి ఆలయానికి మంగళ వాయిద్యాల నడుమ భారీ ర్యాలీతో ఎమ్మెల్యేని తోడ్కొని వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల పేరిట నగదును వారి వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు మంజూరుకై త్వరలోనే స్థల పరిశీలన చేయాలని, ప్రభుత్వ స్థలం లేని పక్షంలో కొనుగోలు చేసైనా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లగా పలువురు గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన బాత్ రూమ్ బిల్లులు రాలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. యాత వీధిలో ఉన్న డ్రైన్ల నుండి మురుగునీరు సక్రమంగా వెళ్లటం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సచివాలయం సిబ్బంది, స్థానిక పంచాయతీ కార్యదర్శిని చూసి సరి చేయించాలని ఆదేశించారు. గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, నాయకులు అల్లు మహాలక్ష్మి నాయుడు, ఎంపీటీసీ డోల కనక మహాలక్ష్మి, సన్యాసేశ్వర్ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుత్రెడ్డి పైడితల్లి, అల్లు కిట్టు, పోతనాపల్లి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పెదఖండేపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన జిల్లెళ్ళమూడి అమ్మ ఆలయ నిర్మా ణానికి వేదపండితుడు విన్నకోట భాస్కరశర్మ ఆధ్వర్యంలో స్థానిక సాయినాధుని ఆలయంలో శంకుస్థాపన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో వారణాసి ధర్మసూరి భగవతి బి.శ్రీనివాసరావు, సాయమ్మ దంపతులు పాల్గొని పూజలు చేయగా వీటిని బ్రహర్షి జిల్లెళ్లమూడి శ్రీమన్నారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కస్తూరి, పుణ్యగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, బ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు గార్లపాటి సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్యాకేజీ తీసుకున్న ఆంధ్రుల ద్రోహి జగన్

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్‌న: గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ దగ్గర ప్యాకేజీ తీసు కుని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆస్తులను తెలంగాణాకు దారాదత్తం చేసిన ఆంధ్రుల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ దత్త పుత్రుడు సీఎం జగన్ అని రాష్ట్ర ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు. తెలంగాణ మంత్రులు నోటికి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి, పాలన గురించి మాట్లాడుతుంటే వైసీపీ నాయకులు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. సీఎం జగన్ కేసీఆర్ చేతిలో కీలుబొమ్మ అన్నారు. అత్యున్నత భావాలు కలిగి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించే తమ నాయకుడు పవన్ కల్యాణ్ గురించి వైకాపా నాయకులు విమర్శలు చేయడం విచారకరమన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వా సలహాదారో? వైసీపీ పార్టీ సలహాదారో? అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సజ్జల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ఏదో చెప్పగలరా అని నిలదీశారు. జనసేన పొత్తుల గురించి వైసీపీ నాయకులకు అనవసరమన్నారు. పొత్తు ఉంటుందో లేదో తెలియకుండానే ఎందుకు వైకాపా నాయకులు వణికిపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. పొత్తున్నా.. లేకపోయినా.. వైకాపా పార్టీని అధికారం నుంచి దించడం ఖాయమన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి సలహాదారుల కారణంగా రాష్ట్రం ఇలా తగలబడిరదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో బీజేపీ నాయకుల కాళ్లు ఒత్తుతూ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డిపై అనేక ఆరోపణలు చేసి, రాజకీయబి లబ్ధికోసం ఆ పార్టీలో చేరి పదవులు అనుభవిస్తున్న నేతలు నైతికత గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకుని సీఎం కావాలని సంతకాలు చేయించుకున్న జగన్మోహన్‌రెడ్డికి, పేద ప్రజల కోసం తన కష్టార్జితాన్ని దారపోస్తున్న తమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు అసలు పోలికే లేదన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దొంగలుగా, దోపిడీ దారులుగా అభివర్ణించిన టీఆర్ఎస్ పార్టీకి లబ్ధిచేకూర్చడానికి తెలంగాణాలో షర్మిలాతో పార్టీ పెట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో ఎన్నికల ఫండ్ రూపంలో వేల కోట్లు తీసుకున్న జగన్మోహన్‌రెడ్డి తొత్తులు ప్యాకేజీల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వారాహి వాహనంతో ప్రజా సమస్యలు తెలుసుకోవ డానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడానికి తమ నాయకుడు సిద్ధమైతే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు జగన్మోహన్‌రెడ్డి మెప్పు పొందడం కోసం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

నేడు జామి ఎల్లారమ్మ జాతరకు ముహూర్తం

విశాలాంధ్ర-జామి: ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవతగా పేరొందిన జామి శ్రీఎల్లారమ్మ అమ్మవారి జాతరకు శనివారం ముహూర్తం ఖరారు చేయనున్నామని జామి గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతీ ఏడాది రథసప్తమి రోజున అమ్మవారి జాతరకు ముహూర్తం ఖరారు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈఏడాది ఆలయానికి కమిటీ నియమించకపోవడం వలన గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సమక్షంలో జాతరను నిర్వహిస్తారు. శుక్రవారం జాతరకు సంభందించిన ముహూర్తాన్ని స్థానిక శివాలయంలో ప్రముఖ వేద పండితులు మావుడూరి భానుమూర్తి శర్మ, ఆయన శిష్యులు ఖరారు చేస్తారు. ఈకార్యక్రమానికి అందరూ హాజరుకావాలని ఇప్పటికే పలువురు పెద్దలకు ఆహ్వానం చేసినట్లుగా గ్రామ ఉప సర్పంచ్ అల్లుపద్మ తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో శుక్రవారం రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ సి నాగరాణి ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పాస్ అయిన అనంతరం విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలలో చేరేందుకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్సు అవగాహన కల్పించాలని తెలిపారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులు త్వరగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం ఉంటుందని టెక్నికల్ డైరెక్టర్ సి నాగరాణి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకొనుటకు సిద్ధమైన విద్యార్థులకు వారికి అవసరమైనటువంటి అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు కళాశాలలో చేరేందుకు అడ్మిషన్ ఫీజు 100% రాయితీ కల్పిస్తున్నట్లు తెలియజేశారు అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సందర్శించి కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ల్యాబ్ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి నవ్య, ఎడ్యుకేషనల్ ఓ ఎస్డి ఎం యుగంధర్, ఐటిఐ ప్రిన్సిపాల్ టీవీ గిరి, ఏ టి డబ్ల్యూ ఓ మంగ వేణి, హెచ్ఎంలు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర-సీతానగరం: ఇంటి పన్నుల వసూలు నూరుశాతం వసూలు చేయాలని, పారిశుధ్య నిర్వ హణలో ప్రతిరోజూ కార్యదర్శులు గ్రామాలలో పర్యటిస్తూ జగనన్న స్వచ్ఛ సంకల్పం నిర్వహించాలని, సమాచారహక్కు చట్టం పట్ల అవగాహన కలిగి దరఖాస్తులను పరిష్కరించాలని ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతోసమావేశం నిర్వహించారు. పంచా యతీ రికార్డులను కార్యదర్శులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ఇళ్లనిర్మాణాలు గూర్చి కూడా దృష్టి పెట్టాలని, ప్రారంభంకాని గృహాలను పురోగతిలోకి తీసుకు రావాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓపి ఆర్డీ వర్మ,పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

అవార్డు బాధ్యతను పెంచింది

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: 74వ రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉద్యోగములో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డు ప్రధానం చేశారు.స్థానిక మున్సిపల్ కమిషనర్ జె.రామప్పల నాయుడు, మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న టి అశోక్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.వినయ్, ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కిరణ్ లకు జిల్లా కలెక్టర్ ప్రశంశా పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అవార్డు అనేది ప్రతి ఉద్యోగి తన ఉద్యోగంలో కనపరిచిన ప్రతిభ ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని, పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన మొదటి సంవత్సరం లోనే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా ఆనందదాయకమని అవార్డు పొందిన ఉద్యోగికి ఉద్యోగ బాధ్యతలను పెంచుతుందన్నారు. అవార్డు కోసమే కాకుండా ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో బాధ్యతలు కొత్తిరికి ఎదురు నిర్వహిస్తే అవార్డుకు మించిన ఆనందం కలుగుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన ఇంజనీరింగ్ పారిశుద్ధ్యం రెవెన్యూ పరిపాలన మెప్మా విభాగాలలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మున్సిపల్ కమిషనర్ ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పరీక్ష చర్చ 2023 లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన మేరకు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలో గల ఎం ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు తీసుకుని వివిధ అంశాలలో 8, 9, 10 విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు పార్వతీపురం మండల అధ్యక్షులు రొంపిల్లి తిరుపతి రావు అలాగే జిల్లా ట్రెజరర్ అయినా రూమ్ పెళ్లి ప్రభాకర్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పారిశర్ల అప్పారావు జిల్లా ట్రెజరర్ ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాయడం వలన మేధాశక్తి పెరుగుతుందని అన్నారు శాస్త్రర సాంకేతిక రంగాల్లో ప్రయోజనం పొంది దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్థుల్లో పరీక్షలు నిర్వహించడం వల్ల పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివిజన్ కుమార్ పిడి తిరుపతిరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని జోగంపేటలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం సీతానగరం పి హెచ్ సి డాక్టర్ శిరీష ఆద్వార్యాన ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరం ద్వారా పిల్లలందరినీ తనిఖీలుచేసి వారికి మందులు అందజేసారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్తనమూనాలు సేకరించారు. పిల్లలందరికీ ఆరోగ్యం, పరిశుభ్రతపై, పరిసరాల పరిశుభ్రతపై, వ్యక్తిగతపరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు,హెల్త్ సూపర్వైజర్ సింహాచలం, ఏఎన్ఎం చైతన్య ,హెల్త్ అసిస్టెంట్ హరికృష్ణ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండి పంపిణీ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్:-పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండి పంపిణీ చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.